ప్రజాజ్యోతి
ఖమ్మం
సోమవారం 19-2-2024 పేజీలు : 6





## అంగరంగ వైభవంగా పొంగులేటి రిసెప్షన్ వేడుక

**కల్లూరు ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఐదెకరాల్లో పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్,ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్, నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు,మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్ మొత్తంగా 70 ఎకరాల్లో వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామం కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో నిర్వహించారు.ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలొచ్చి లోహిత్ రెడ్డి భవాని వధూవరులను దీవించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి– మాధురి దంపతులు ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి– శ్రీలక్ష్మి దంపతులు వేడుకకు విచ్చేసిన వారిని అతిథి మర్యాదలతో ఆహ్వానించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు,మట్టా రాగమయి,ఇతర ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వివిధ వ్యాపార, వాణిజ్య రంగ ప్రముఖులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను దీవించారు.

మిగతా 4లో...



## జోరుగా పశువుల అక్రమ రవాణా

- ప్రతీరోజు భారీ వాహనాల్లో కబేళాలకు తరలింపు
- పట్టించుకోని అధికారులు

**చర్ల :** భద్రాద్రి జిల్లా చర్ల మండల కేంద్రంగా పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఈ అక్రమ దందా గురించి పట్టించునేవారు లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా పశువుల రవాణా కొనసాగుతోంది. ప్రతీరోజు ఛత్తీస్‌గఢ్ నుంచి పశువులను సేకరించి డీసీఎంలు, కంటైనైర్లు, ట్రాలీ ఆటోల్లో కుక్కి వాటిని హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని కబేళాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో వాటిని చిత్రహింసలకు గురి చేస్తున్నారు. పశువుల కాళ్లు, శరీర భాగాలు విడిపోయి మూగజీవాలు అల్లాడి పోతున్నాయి. పశువులను చంపి అనేకమంది వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు. ఈ వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కొందరు ఏకంగా ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పశువుల అక్రమ వ్యాపారంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చూడడానికి కూడా పశువులు కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్ల, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో పశుసంపద అధికంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న కొంతమంది పశువులు అక్రమ వ్యాపారంపై కన్నెశారు. స్థానికంగా ఉండే వారిని ఏర్పాటు చేసుకుని చర్ల, ఛత్తీస్‌గఢ్ గ్రామాల్లో ఉన్న పశువులను కొనుగోలు చేస్తున్నారు. అనంతరం వాటిని వందల కిలోమీటర్లు నడిపించి చర్ల మండల కేంద్రంలోని లెలిన్‌కాలనీ, లక్ష్మీకాలనీ, తాలిపేరు ప్రాజెక్టు ప్రాంతాలకు తీసుకొచ్చి ఆవులు, ఎడ్లు, గేదెలను ప్రత్యేకంగా కంటైన్లు, డీసీఎం వాహనాల్లో ఎక్కిస్తున్నారు. వాటిని హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని కబేళాలకు తరలిస్తున్నారు.



## ఐక్యతతో ఏమైనా సాధించొచ్చు

- జిల్లా స్థాయిలో చెప్పుకునే విధంగా రూప్లా తండాలో వేడుకలు జరగాలి
- రూప్లా తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

2

## నేడు కూసుమంచిలో సంత్ సేవా లాల్ జయంతి వేడుకలు

3

ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి



## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో
# జిల్లా స్థాయి పోటీలకు దరఖాస్తుల స్వీకరణ



ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి).ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు పురస్కరించుకుని రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. వ్యాసరచన విభాగంలో "నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్ గా మారితే, ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను" అనే అంశం పై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. నినాదం విభాగంలో "పొదుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి" అనే అంశంపై, పోస్టర్ విభాగంలో "డిజిటల్, సైబర్ పరిశుభ్రత" అనే అంశంపై చేతితో గానీ, డిజిటల్ గా గానీ వేయవచ్చని ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని ఎల్డిఎం తెలిపారు. విద్యార్థి పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాల/కళాశాల పేరు, వయస్సు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 22 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆఫీస్ కి చేరే విధంగా పోస్ట్ లేదా ఈమెయిల్ **(leadbankkhammam@yahoo.com)** ద్వారా వ్యాసం, నినాదం, పోస్టర్ లను పంపించాలని ఎల్డిఎం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉచిత వైద్యపరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘం భవనం లో సి ఎస్ సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకుని ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు . షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , ఊపిరితిత్తులు , కిడ్నీ ,లివర్ , గుండె , బ్లడ్ గ్రూపింగ్ , క్యాన్సర్, ఎలర్జీ వీటితోపాటు 54 రకాల పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి డిస్టిక్ సెక్రెటరీ గజ్జి సూర్యనారాయణ , నాగేశ్వరావు, రాంప్రసాద్ , క్యాంపు కోటేటర్



అశోక్ కుమార్ , గోపి , తిరుపతి , పద్మ , ప్రసన్న , సీమ , శ్రీలత , రిజ్వాన , లావణ్య , మాధవి, జ్యోతి , ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కంటే అభివృద్ధి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయి
### మండల వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :** ప్రజా ప్రతినిధులు తాము పదవిలో ఉన్నంత కాలంలో పదవి కంటే చేసిన అభివృద్ధి పనులే చిరస్థాయిగా గుర్తుంటాయని మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని ఏలు వారి గూడెం గ్రామ సర్పంచిగా ఐదేళ్లపాటు ఎంతో అభివృద్ధి చేసిన దేవవరం దేవేందర్ రెడ్డి కి ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకమండలికి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన నాయకులు తను నమ్ముకున్న ప్రజలకు ఎంతో కొంత సేవ చేస్తేనే గుర్తింపు ఉంటదని నూతనంగా ఏర్పడిన ఏలువారిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన దేవేందర్ రెడ్డిని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజలు సేవ చేసే నాయకుడిని ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని సూచించారు గ్రామ అభివృద్ధి చెందితే మండలం అభివృద్ధి చెందుతుందని మండలం అభివృద్ధి చెందితే జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందని రాష్ట్రం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలిపారు. మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్ముకొని నాకు ఓట్లు వేసి గెలిపించిన నా గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐదు ఏళ్ల పాటు నిరంతరంగా కృషి చేశానని గ్రామంలో అన్ని వీధుల్లో సిసి రోడ్లు రెండు వాటర్ ట్యాంకులు 20 మందికి దళిత బంధు, ముగ్గురికి బీసీ బంధు అనేక మందికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించానని గుర్తు చేశారు. నా కుటుంబ పనుల కన్నా నా గ్రామస్తుల పనులే ముఖ్యమన్న ఉద్దేశంతో నిరంతరం ప్రజల్లో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకొని గ్రామ అభివృద్ధికి పాటు పడ్డానని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారం మండల అధికారుల సహకారం నాకు ఎల్లప్పుడూ ఉన్నాయని ఆయన గుర్తు చేశారు ఈ సందర్భంగా దేవవరం దేవేందర్ రెడ్డి ఆయన సతీమణి కవితను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి పాలకవర్గాన్ని శాలువాలతో పుష్ప గుంచాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్తయ్య, యూత్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనకల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి
# సినీ ఇండస్ట్రీలో గెలవడం గర్వకారణం
### తాసిల్దార్ పొన్నం చందర్




**బోనకల్, ఫిబ్రవరి18,ప్రజాజ్యోతి:** బోనకల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి హైదరాబాద్ సినిమా ఇండస్ట్రీలో వైస్ ప్రెసిడెంట్ గా గెలవడం గర్వకారణం అని బోనకల్ మండల తాసిల్దార్ పున్నం చందర్ అన్నారు. స్థానిక రైతు వేదికలో తాసిల్దార్ పొన్నం చందర్ గిరిజన నాయకులతో కలిసి మూవీ టీవీ ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాస్ రాథోడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్టుగా ఎదగాలంటే ఎంతో కష్టపడాలని అలాంటిది ఆర్టిస్టు గా కొనసాగుతూ ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందటం నిజంగా బోనకల్ ప్రాంతానికి గర్వకారణమని ఆయన రాథోడ్ ను అభినందించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ... టాలెంట్ ఉన్నవారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని దానినీ సద్వినియోగం చేసుకోవడం వారిపై ఆధారపడి ఉంటుందని, ఏది ఏమైనా మా ప్రాంత గిరిజన బిడ్డ సినిమా ఇండస్ట్రీలో కొనసాగటం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు గుగులోత రమేష్, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు స్వామి, గుగులోతు పంతులు నాయక్, గుగులోతు శ్రీను, మొగులూరు రామకృష్ణ, పిచ్చేశ్వరరావు నాయక్, గుగులోతు నరేష్, భూక్యా సైదా గురక, బానోతు మురళి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు





**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** ఖమ్మం అయిదవ డివిజన్ యుపిఎస్ కాలనీ ఖానాపురం హవేలి లో గల సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం నందు రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజు 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని, గిరిజనుల వలస జీవితం నుండి స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంలో, తండాలు నిర్మించడంలో, వ్యవసాయం చేయటంలో ప్రముఖ పాత్ర పోషించాడని అన్నారు. ప్రజలందరూ ఎప్పుడు ఐక్యమత్యంతో సోదర భావంతో మెలగాలని ఆశించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, రాధాకృష్ణ, ఉమారాణి, మణికంఠ నాయక్, సూర్య నాయక్, ఎం.వీరన్న , బి కొండల్ , మల్సూర్, వినోద భాయి, లక్ష్మీబాయి, బిక్కు భాయి, లలితా భాయి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగాల వితరణ

**- ప్రతి ఒక్కరూ ప్రేమ, భక్తి భావంతో మెలగాలి**

**- ఇందుర్తి సురేందర్ రెడ్డి**



**కారేపల్లి, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :** సమాజంలో ప్రతి ఒక్కరూ తమకున్న సమయంలో ఎంతో కొంత సమయాన్ని భగవన్నామస్మరణకు కేటాయించి ప్రేమ, భక్తి భావంతో మెలగడం వలన మానసిక ప్రశాంతత తోపాటు మంచి సమాజం ఏర్పడడానికి కృషి చేసినవారం అవుతామని సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సింగరేణి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీకోధి నామ సంవత్సర నూతన పంచాంగాలను ఇందుర్తి సురేందర్ రెడ్డి పురోహితులకు బహుకరించారు.నిత్యం పురోహితులకు ఉపయోగపడే ఈ నూతన పంచాంగాలను కారేపల్లి,కామేపల్లి,గార్ల రఘునాథపాలెం మండలాల అర్చకులకు అందించేందుకు అర్చక సంఘం అధ్యక్షుడు కొత్తలంక కైలాష్ శర్మకు సురేందర్ రెడ్డి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్రతి తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పర్వదినం ముందు గత ఐదు సంవత్సరాల నుండి ఈ పంచాంగాలను ఆనవాయితీగా ఆయన పురోహితులకు అందిస్తున్నారు.ఈకార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వరశర్మ, గోదావరి భువనేశ్వరి,ఈశ్వరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూసుమంచిలో సంత్ సేవా లాల్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి**

**కూసుమంచి ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి**



తెలంగాణ వ్యాప్తంగా నియోజక వర్గస్థాయిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ ఈ నెల 19న సోమవారం కూసుమంచి లో జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కూసుమంచి లోని బంజారా భవన్ ఖాళీ స్థలంలో జరిగే ఈ వేడుకకు పాలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**



రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది లవంగాల అనిల్, తిరుపతికి చెందిన శ్రీహరి రెడ్డి, ముస్లిం మైనారిటీల నాయకుడు మసీయుద్దీన్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్యతతో ఏమైనా సాధించొచ్చు

**- జిల్లా స్థాయిలో చెప్పుకునే విధంగా రూప్లా తండాలో వేడుకలు జరగాలి**

**- రూప్లా తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**



**కారేపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి**

బంజారా లు అందరూ ఐక్యతను చాటాలని, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు, భవిష్యత్తు కాలంలో జిల్లాలోని రూప్లా తండాలో జరిగే సేవాలాల్ జయంతి వేడుకలు చూడడానికి ప్రజలు వచ్చే విధంగా జరుపుకోవాలని భూక్య రవీందర్, భూక్య లాల్ సింగ్ లు అన్నారు. లంబాడ ప్రజల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఆదివారం మండల పరిధిలోని మాణిక్యరం గ్రామపంచాయతీలో రూప్లా తండాలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన వేసి పూజలు నిర్వహించి, పాయసాన్ని నైవేద్యంగా అగ్నిలో సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిఐ భూక్య రవీందర్, ఇరిగేషన్ డి ఈ భూక్యా లాల్ సింగ్ లతో కలిసి పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ సేవాలాల్ జయంతిని వైభవంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఆదివారంఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం తండాకు చెందిన అనేక మంది ఉద్యోగస్తులు సుదూర ప్రాంతాల నుంచి సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం గ్రామానికి రావడం గిరిజనుల ఐక్యతకు అద్దం పడుతుందన్నారు. సేవాలాల్ మహారాజ్ ముఖ్యంగా బోధించిన అంశం సైతం గిరిజన ఐక్యతే అని అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వేడుకలు అద్భుతంగా జరిగాయని, భవిష్యత్తులో ఇంతకంటే అత్యున్నతంగా ఐక్యంగా జరుపుకోవాలని సూచించారు. గిరిజనులకు చైతన్య%శ్% కలిగించి, వారికి దశ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలిపారు. అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవలాల్ మహారాజ్ జన్మించారని, జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమయ్యారన్నారు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారని, క్రమంలో బ్రిటిష్ ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యిందని తెలియజేశారు. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ వచ్చారని అన్నారు. సాతీ భవానీ(సప్త మాతృకల)పై పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు అని ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడచుకుందని సూచించారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చిన మహానుభావుడు సేవాలాల్ అని కొనియాడారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు పది కోట్లకు పైగా బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని, సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. అదేవిధంగా ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి అని, అహింస మహా పాపమని, మద్యం, ధూమపానం శాపమని హితవు పలికాడు. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకుండి ఉన్న లంబాడీ లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సునావత్ వెంకన్న, భూక్యా లక్ష్మణ్, భూక్య శ్రీను, జగ్యా, సునావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు

**కారేపల్లి ఫిబ్రవరి18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ఎస్సైగా దాదాపు16 నెలలు పనిచేసిన పుప్పాల రామారావుని మండల జర్నలిస్టులు మెమెంటో ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని శివాలయం ఆవరణంలో బదిలీపై వెళుతున్న ఎస్సై రామారావును పలువురు రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులతో కలిసి మండల జర్నలిస్టులు ఆయన మండలంలో చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండేలా మెమెంటోతో సత్కరించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు రాజకీయపక్ష నేతలు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కులమతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన ఎస్ఐ రామారావును మండల ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారన్నారు. క్లిష్టమైన ఎన్నో సమస్యలను మండలంలో తన వాక్చాతుర్యం చేత సమయస్ఫూర్తితో పరిష్కరించిన ఎస్సైగా రామారావు గుర్తు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భీమవరపు శ్రీనివాసరావు,అనంతారపు వెంకటాచారి, దమ్మాలపాటి కృష్ణ,పాలిక శ్రీనివాసరావు, జిట్టబోయిన శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరరావు,తేళ్ల శ్రీనివాసరావు,ముక్కా వెంకటేశ్వర్లు,చిన్ని ప్రవీణ్, బానోతు బాలు,గుడెల్లి శ్రీనివాస రావు,జంగా నరేష్,కందుల ప్రసాద్,స్థానిక ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,సురేందర్ మానియార్,మేదరి టోనీ,పోలగాని శ్రీనివాస్, సిపిఎం పార్టీ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు,సిపిఐ పార్టీ నాయకులు బోళ్ళ రామస్వామి,టిడిపి నాయకులు చిన్ని శ్రీనివాసరావు, వ్యాపారస్తులు ఇందుర్తి సురేందర్ రెడ్డి, నల్లాటి శ్రీనివాసరావు,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




## వైరాలో లారీ,రెండు కార్లు ఢీ





**వైరా ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ కేంద్రమైన వైరాలో లారీ రెండు కార్లు ఢీకొని ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఖమ్మం వైపు నుంచి వెళ్తున్న కారు తల్లాడ వైపు నుంచి వస్తున్న కారును ఢీ కొట్టింది. అదే వేగంతో ముందు నుంచి వస్తున్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదంలో సత్తుపల్లి గంగారం స్పెషల్ బెటాలియన్ లో డీఎస్పీగా పని చేస్తున్న ఎం. శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. మరో కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలవటంతో అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటన స్థలానికి వైరా ఎస్సై చేరుకొని పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. గాయపడ్డ వ్యక్తులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సంఘటనపై వైరా ఎస్సై కేసు నమోదు చేశారు.

## బిజెపి జాతీయ పాలక సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు నల్లగట్టు ఉపేందర్

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**
ఈ నెల 17,18 తారీకులలో ఢిల్లీ భారత్ మండపం లో బిజెపి నేషనల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాని కి ముఖ్య అతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు జె పి నడ్డ, జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సమావేశానికి తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన బిజెపి మండల పార్టీ నాయకులు నల్లగట్టు ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలు కు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు, వచ్చే వంద రోజులు పార్టీకి ఎంతో కీలకమని బిజెపి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారని నవభారత్ నిర్మాణం కోసం నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారని దేశపు రేఖలు మారిపోయాయని



25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని భారత్ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

# అంగరంగ వైభవంగా పొంగులేటి రిసెప్షన్ వేడుక





**కల్లూరు ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):**
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఐదెకరాల్లో పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్,ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్, నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు,మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్ మొత్తంగా 70 ఎకరాల్లో వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామం కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో నిర్వహించారు.ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలొచ్చి లోహిత్ రెడ్డి భవాని వధూవరులను దీవించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి- మాధురి దంపతులు ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి- శ్రీలక్ష్మి దంపతులు వేడుకకు విచ్చేసిన వారిని అతిథి మర్యాదలతో ఆహ్వానించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు,మట్టా రాగమయి,ఇతర ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వివిధ వ్యాపార, వాణిజ్య రంగ ప్రముఖులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను దీవించారు.

**ఆకట్టుకున్న పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్**
వధూవరులు ఆసీనులయ్యే వేదికను ఐదు ఎకరాల్లో సువిశాలంగా మలిచారు. పీఎస్ఆర్ ప్యాలెస్ పేరుతో రాజభవనం ఆకృతిలో భారీ సెట్టింగ్ వేశారు.హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా, ఆధ్యాత్మిక గోపుర నమూనాలో తీర్చిదిద్దిన ఈ భారీ సెట్టింగ్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ భవనానికి ఇరువైపులా కొండల మీది నుంచి జలపాతం జాలువారేలా,సహజసిద్ధంగా ఉండేలా మలచడం విశేషం. వీటితో పాటు.. ప్రత్యేక స్టార్లు, పచ్చని పూదోటలు, ఫౌంటెన్లు భారీగా ఏర్పాటు చేశారు.

**"ఆహా ఏమి రుచి'**
వేడుకకు విచ్చేసిన అతిథులకు మొత్తంగా 12 స్టాళ్లను ఏర్పాటు చేసి విందు భోజనం పెట్టారు. పది స్టాల్లు నాన్ వెజ్, ఒక స్టాల్ వెజ్,మరో స్టాల్ వీఐపీల కోసం ఏర్పాటు చేశారు.చికెన్ బిర్యానీ,మటన్ బిర్యానీ,రొయ్యల వేపుడు, తందూరి చికెన్,మటన్ కర్రీ, గోంగూర బోటీ, యాట తలకాయ కూర.రుమాలీ రోటీ.. ఇలా పలు రకాల నోరూరించే వంటకాలు విచ్చేసిన వారికి వడ్డించారు. భోజనం తర్వాత నాలుగు రకాల ఐస్ క్రీములు,సీతాఫల్ జ్యూస్,డబుల్ కా మీఠా,స్వీట్ ఖిల్లీ ఏర్పాటు చేసి అందరికీ పసందైన భోజనాన్ని అందించారు.

**ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లు**
వేడుకగా వేలాదిగా ప్రజానీకం తరలివస్తారని ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్లుగా ఏర్పాట్లును చేశారు. పార్కింగ్?కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లును చేశారు. ఏసీపీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు,ఎస్ ఐలు,ఏఎస్ లు,ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ప్రథమ చికిత్స కేంద్రం,ఫైర్ సర్వీస్ ఇలా భద్రత పరమైన అన్ని జాగ్రత్తలను తీసుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.







## కృషి, పట్టుదల ఉంటే విజయం సొంతం అవుతుంది

**కటిక పేదరికం నుంచి కష్టపడి విదేశీ ఉద్యోగం సాధించిన కిన్నెర రవి**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి :**



తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన కిన్నెర రవి దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో అవమానాలు ఆటంకాలు ఎదుర్కొంటూ ఈరోజు అగ్ర దేశం అయినటువంటి అమెరికా దేశం లో ఉద్యోగం చేయడానికి శనివారం వెళ్ళాడు.. తన తండ్రీ చిన్నప్పుడే దూరం అయ్యాడు తన తల్లి కిన్నెర సుగుణమ్మ కష్టపడి కూలి పని చేసి రూపాయి రూపాయి కుడపెట్టి కుమారున్ని చదివించింది.. చిన్న తనం నుండి ప్రభుత్వ బడులలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకుంటూ. ఈ రోజు అమెరికాలో ఉద్యోగం చేయడానికి వెళ్తున్నాడు. తన కుటుంబానికి తను పుట్టిన గ్రామానికీ మంచి పేరు తెచ్చిపెట్టాడు. కృషి పట్టుదల ఉంటే విజయం సొంతం అవుతుందని అనడానికి ఇతనే నిదర్శనం అని దళిత సంఘాల నేతలు కుటుంబ సభ్యులు, అ గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నాగు బండి వెంకటనారాయణ





**చింతకాని ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**
చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కోడుమూరు గ్రామంలో గల జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగింది అధ్యక్షులుగా నాగు బండి వెంకటనారాయణ మరియు ప్రధాన కార్యదర్శిగా చల్లా కృష్ణారావు కోశాధికారిగా కొండా దుర్గా శంకర్ మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శులు జాయింట్ కార్యదర్శులు ఈసీ మెంబర్లు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాగు బండి వెంకటనారాయణ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మండల ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడతానని అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేద ఆర్యవైశ్యులకు ఈ సంఘం తరఫున సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళలా ముందు ఉంటానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ కోశాధికారి మరియు పిసిసి కోశాధికారి కల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ సాధన కోసం ముఖ్యమంత్రి గారిని ఒప్పించి కార్పొరేషన్ సాధిస్తానని పేద వైశ్యులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య జిల్లా నాయకులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా ఆర్యవైశ్యులను కేవలం ఓట్లుగానే చూస్తున్నారని మనందరం కలిసికట్టుగా ఉండి పార్టీలకతీతంగా ఎవరైతే మన ఆర్య వైశ్యులను గుర్తించిన వారికే మనం అండగా ఉండాలని అలాంటి వారి కోసం నేను ఎప్పుడూ ముందే ఉంటానని అన్నారు. చింతకాని మండల మాజీ అధ్యక్షులు జవ్వాజీవీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మాట్లాడిన విధంగా ఎవరైతే ఆర్యవైశ్య కార్పొరేషన్ కి కట్టుబడి ఉంటారో ఎవరైతే ఆర్యవైశ్యులకు సముచిత స్థానాన్ని కల్పిస్తారో వారి వైపే ఆర్యవైశ్యులు అందరూ ఉండాలని ఆకాంక్షించారు.జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు మాట్లాడుతూ జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉండి అన్ని మండలాల కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆర్యవైశ్య సంఘాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి మిగతా అన్ని కుల సంఘాలకు దీటుగా ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వ సుజాత జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి వాసుదేవరావు జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, చారు గుండ్ల లక్ష్మీనరసింహారావు, కొదుమూరి జగన్నాథం,తెలుకుంట్ల ధనుంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.